క్లుప్తంగా

సెలవులు సద్వినియోగం కావాలి

పాలకొండ రూరల్: ప్రస్తుత వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయాధికారి బబ్బూరి గణేష్‌బాబు అన్నారు. శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం చిత్రలేఖనం, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ క్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు జి.మురళి విద్యార్థులకు పుస్తక పఠనం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు డిప్యూటీ ఈవో సూచనలు



విద్యార్థులకు సూచనలిస్తున్న డిప్యూటీ ఈవో ప్రసన్నకుమార్

సీతంపేట: టెన్త్ సప్లమెంటరీ పరీక్షలకు విద్యార్థులు బాగా చదివి సిద్ధం కావాలని ఐటీడీఏ డిప్యూటీ ఈవో ఆర్.ప్రసన్నకుమార్ సూచించారు. స్థానిక బాలికలు, బాలుర ఆశ్రమ పాఠశాలల్లో టెన్త్ ఫెయిల్ విద్యార్థులకు ఇస్తున్న శిక్షణ కేంద్రాన్ని ఆయన గురువారం సందర్శించారు. విద్యార్థులకు పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు చంద్రరావు, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనృసింహస్వామికి ముడుపులపూజలు



పూజలందుకుంటున్న లక్ష్మీనృసింహ స్వామి

సీతానగరం: స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన లక్ష్మీనృసింహ స్వామికి గురువారం భక్తులతో ఆలయ ప్రధాన అర్చకుడి శ్రీనివాసాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు ముడుపుల పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ ప్రతి గురువారం ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ లోకకళ్యాణార్థం జరుగుతున్న ముడుపుల పూజలకు దూరప్రాంతాలనుంచి వందలాది మంది భక్తులు హాజరవుతున్నారని తెలియజేశారు. అలాగే స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయ ప్రాంగణంలో క్యూకట్టి కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు.

అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహిళల నిరసన

పాచిపెంట: మండల కేంద్రంలోని దనాన వీధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని నిలుపుదల చేయాలని కోరుతూ పలువురు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ డి.రవికి వినతిపత్రం అందజేశారు.

ఎంపీడీవోగా ఎంఎల్ఎన్ ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

పాచిపెంట: పాచిపెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎంఎల్ఎన్ ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎంఎల్ఎన్ ప్రసాద్ ఇంతవరకు సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పాచిపెంట ఎంపీడీవోగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్‌కు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

30 మద్యం బాటిల్స్ స్వాధీనం

సాలూరు: పట్టణంలోని డీలక్స్ సెంటర్ వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ రవిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ, డీలక్స్ సెంటర్ వద్ద రూట్ వాచ్ చేపడుతుండగా స్కూటీలో తరలిస్తున్న 30 మద్యం బాటిల్స్‌ను పట్టుకున్నామని చెప్పారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, స్కూటీ సీజ్ చేశామన్నారు.



కొమరాడలో కార్మికలోకం వర్ధిల్లాలని నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు, కార్మికులు



గరుగుబిల్లిలో జరిగిన కార్యక్రమంలో కార్మికశక్తికి జోహార్లు చెబుతున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు



పాలకొండ: పట్టణంలో ర్యాలీ చేస్తున్న కార్మికులు, నేతలు

మే డే స్ఫూర్తితో పోరాడుదాం..!



సీతంపేట: ర్యాలీ చేస్తున్న కార్మికులు

కార్మిక హక్కుల సాధనకు, కార్మిక సమస్యల పరిష్కారానికి మే డే స్ఫూర్తితో ఐక్యంగా కార్మికులంతా పోరాడుదామని పలు కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా పలుచోట్ల గురువారం కార్మికులు ర్యాలీలు నిర్వహించారు. మే డే జెండాలను ఎగురవేశారు. రాష్ట్రంలో, కేంద్రంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని పలువురు వక్తలు మండి పడ్డారు. పాలకులు కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు అండగా నిలుస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో కార్మిక హక్కుల సాధనకు సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



వీరఘట్టంలో మే డే సందర్భంగా ర్యాలీ చేస్తున్న కార్మికులు



గుమ్మలక్ష్మీపురం గిరిజన సంఘ కార్యాలయం వద్ద ఎర్రజెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు



పాలకొండ రూరల్: ఆర్టీసీ డిపో వద్ద ఈయూ నేతృత్వంలో మే డే వేడుకల్లో నాయకులు



జియ్యమ్మవలస రూరల్: మండల కేంద్రంలో కార్యక్రమంలో కార్మికుల హక్కులు తెలియజేస్తున్న సీఐటీయూ నాయకులు



గుమ్మలక్ష్మీపురం(కురుపాం): కురుపాంలోని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ వద్ద మేడే వేడుకలు



పాలకొండ రూరల్: గొట్ట మంగళాపురం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయుకులు

ముగిసిన అంతర్జాల సదస్సు

గుమ్మలక్ష్మీపురం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో కథ, కవిత, పాటల రచనపై అవగాహన కల్పించేందుకు ఏప్రిల్ 30 నుంచి నిర్వహించిన అంతర్జాల అంతర్జాతీయ అవగాహన సదస్సు గురువారం ముగిసింది. కార్యక్రమానికి అంతర్జాతీయ, రాష్ట్ర స్థాయి కవులు, ఉపన్యాసకులు పాల్గొని చక్కని అంశాలను వివరించారని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీవరం పేర్కొన్నారు. ముగింపు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.రామయ్య ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

దోమల నివారణ మందు పిచికారీ

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని జోబగూడ, కేడీ కాలనీ గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారీ గురువారం చేపట్టారు. దోమల కారణంగా మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా వంటి విషజ్వరాలు ప్రబలుతాయని, దోమలు లేకుండా ప్రతి ఇంటి వారు దోమల నివారణ మందు స్ప్రే చేసుకోవాలని తాడికొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.బుద్ధేశ్వరరావు సూచించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్‌రావు, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



జోబగూడలో దోమల నివారణ మందు స్ప్రే చేయిస్తున్న వైద్యాధికారి బుద్ధేశ్వరరావు

జ్వరాలపై తస్మాత్..

భామిని: మండలంలోని నులకజోడులో డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ కె.విజయపార్వతి, మండల ప్రత్యేకాధికారి డి.సత్యనారాయణ గురువారం సందర్శించి జ్వరాలపై ఆరా తీశారు. ఇప్పటికే జ్వర పీడితులకు అందించిన వైద్య సేవలపై ఆరా తీశారు. జ్వరాలు తగ్గిన బాధితులకు కీళ్ల నొప్పులు తగ్గకపోవడాన్ని గుర్తించారు. ఇంటింట ఫీవర్ సర్వే చేయించారు. జ్వర పీడితుల నుంచి రక్తపూతలు సేకరించారు. ఎంపీడీవో కొండపల్లి సత్యం, ఈవో నుకన్నాయుడు, వైద్య సిబ్బంది, ఆశాలు ఇంటింట సర్వే నిర్వహించారు.



వైద్య సేవలపై ఆరాతీస్తున్న అధికారులు

అభివృద్ధి పనులపై సమీక్ష

జియ్యమ్మవలస: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ధర్మారావు ఆధ్వర్యంలో మండల ప్రత్యేకాధికారి కె.కొండలరావు సమక్షంలో అభివృద్ధి పనులపై గురువారం సమీక్ష నిర్వహించారు. విద్య, వైద్యారోగ్య, వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులను వారి పరిధిలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పనులను ఆరాతీశారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్రజాసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని మండల ప్రత్యేకాధికారి తెలిపారు.



అధికారులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి కొండలరావు

పరామర్శ

జియ్యమ్మవలస(రూరల్): మండలంలోని శిఖబడి గ్రామానికి చెందిన దాసరి పార్వతమ్మ, కోట స్వామినాయుడు, బీజేపురానికి చెందిన మరిశర్ల ప్రసాద్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి గురువారం ఆయా గ్రామాలు వెళ్లి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఆమె వెంట జెడ్పీటీసీ సభ్యురాలు మూడడ్ల శశికళ, పార్టీ మండల కన్వీనర్ కోట రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి

నేటి నుంచి దోమల నివారణ మందు స్ప్రేయింగ్

సీతంపేట: మండలంలో శుక్రవారం నుంచి ఐఆర్‌ఎస్ ఏసీఎం 5 శాతం దోమల నివారణ మందు ద్రావణాన్ని స్ప్రేయింగ్ చేయనున్నట్టు మలేరియా నివారణా సబ్ యూనిట్ ఆఫీసర్ జె.మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కోసంగి, బుర్జగూడ పరిధిలో స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ఐటీడీఏ పీఓ యశ్వంత్‌కుమార్ రెడ్డి ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాలకొండ రూరల్: పట్టణంలోని విద్యుత్ ఉప కేంద్రంలో శుక్రవారం 11 కేవీ విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల చేపట్టనున్నట్టు ఆ శాఖ ఈఈ టీజీకే మూర్తి గురువారం తెలిపారు. టౌన్-ఫీడర్ పరిధిలో ఇందిరానగర్, వడమ కొత్త కాలనీ, వడమ, నగర పంచాయతీ పరిసర ప్రాంతాలు, గారమ్మకాలనీ, రాజాం రోడ్డు, గజాలా ఖానా వయా తుమరాడ వరకూ.. వీరఘట్టం లైన్ పరిధిలో యరకారాయపురం, గొట్ట మంగళాపురం, చిన మంగళాపురం, తంపటాపల్లి, బుక్కూరు, రాజుపేట, అర్ధలి, బాసూరు, ఎల్.ఎల్.పురం, పద్మాపురం, చిన కోటిపల్లి, కోటిపల్లి తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వేసవిలో పశువులకు నీటి తొట్టెలు వినియోగించాలి



పరిశీలిస్తున్న ఎంపీడీఓ పి.త్రివిక్రమరావు

సీతానగరం: మండలంలోని గ్రామాల్లో వేసవిలో పశువులకు ఏర్పాటు చేసిన తాగునీరు తొట్టెలను పాడిపశువులున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పి.త్రివిక్రమరావు అన్నారు. కొత్తవలస, రామవరం, పెదభోగిలి గ్రామాల్లో గురువారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంతో పాటు రామవరంలో పశువుల నిమిత్తం చిర్మాణం చేసిన నీటి తొట్టెను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పింఛన్లు నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కోరారు. వేసవిలో పశువులకు తాగునీరు అవసరముందని, వాటి నీటి అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామానికి ఒక మంచినీటి తొట్టె నిర్మాణం జరిగిందని తెలిపారు. పంచాయతీ పాలకులు, పశువులున్న రైతులు మంచినీటి తొట్టెలో నీరు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ఆయాగ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం టీఏలు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీ నియామకం

కొమరాడ: వైఎస్సార్ సీపీ మండల కమిటీ నియామకం జరిగింది. ఈ మేరకు పార్టీ కేంద్రం కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. కమిటీ సభ్యుల వివరాలిలా..



వైస్ ప్రెసిడెంట్	చింతాడ శ్రీనివాసరావు
వైస్ ప్రెసిడెంట్	శ్రీరామలక్ష్మణ దొరబాబు
జనరల్ సెక్రటరీ	నందిగాన ప్రసాదరావు
జనరల్ సెక్రటరీ	మజ్జి వెంకటరమణ
జనరల్ సెక్రటరీ	శీరా తిరుపతిరావు
జనరల్ సెక్రటరీ	కోలక తిరుపతిరావు
సెక్రటరీ	సిరిపురం రామకృష్ణ
సెక్రటరీ	డి.కైలాష్‌రావు
సెక్రటరీ	ముంజేటి సుగుణ
సెక్రటరీ	గంటేడ సింహాచలం
సెక్రటరీ	కొండగొర్రి వాసు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	ఎం.తిరుపతిరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	మరడాన మధుసూదనరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	ఎల్.గౌరునాయుడు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కేంద్రిక చిన్నపుదొర
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కె.ధర్మారావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కె.రాజారావు

ఎగ్జిక్యూటివ్ మెంబర్	హిమరిక పకీరు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కేతిరెడ్డి మోహనరావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	ఉయ్యక కామేష్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సిరికి సింహాచలంనాయుడు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సాలపు కృష్ణమూర్తినాయుడు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	పాలక రాజేష్
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సుంకరి సుగుణ
ఎగ్జిక్యూటివ్ మెంబర్	కె.బాబురావు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	పి.తులసిరాయుడు
ఎగ్జిక్యూటివ్ మెంబర్	సామల బుజ్జి(పరమేష్)

వేసవి క్రీడల శిక్షణా శిబిరం ప్రారంభం



అభ్యర్థులకు సూచనలిస్తున్న స్పోర్ట్స్ ఇంచార్జ్

సీతంపేట: స్థానిక గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో గురువారం వేసవి క్రీడల శిక్షణా శిబిరాన్ని స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకాబ్ దయానంద్ ప్రారంభించారు. నెల రోజుల పాటు జరిగే ఈ క్రీడల్లో బాస్కెట్‌బాల్, హాకీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్ క్రీడల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. క్రీడాకారులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పాలకొండ ఆశ్రమ పాఠశాల, భామిని మోడల్ స్కూల్ ఆవరణలో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు ఎస్.ఈశ్వరరావు, ఎం.దిలీప్, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

పాలకొండ రూరల్: క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రజలకు అందుబాట్లో ఉంటూ మరింత మెరుగైన సేవలు అందించాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ శివ్వాల మన్మధరావు అన్నారు. పాలకొండ మండలం కొండాపురం గ్రామంలో ఎంపీడీవోతో కలసి గురువారం ఆయన పర్యటించారు. అక్కడి సచివాయ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. సాగు, తాగునీటి వనరులు, పారిశుధ్య, ప్రజా ఆరోగ్య నిర్వహణకు తొలి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ క్రమంలో పింఛన్ల పంపిణీ పరిశీలించారు. మండల పరిధిలో 32 పంచాయతీల్లో 7,188 మంది పింఛను లబ్ధిదారులకు ఉన్నట్లు ఎంపీడీఓ రంగారావు తెలిపారు. అధికారులు సమన్వయంతో 91 శాతం బట్వాడా చేపట్టినట్లు వివరించారు.



కొండాపురంలో పింఛన్ల పంపిణీ పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి మన్మధరావు



నేరడిలో మొక్కజొన్న గింజలు ఆరబెడుతున్న రైతు కుటుంబం



గురండిలో నేలమట్టమైన రబీ వరి చేలు

వర్షాలతో అన్నదాత కష్టాలు

అకాల వర్షాలతో భామిని మండలంలోని రైతులు అవస్థలు పడుతున్నారు. రబీ పంటలు చేతికందుతున్న తరుణంలో కురుస్తున్న అకాల వర్షాలతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. మొక్కజొన్న పంట చేతికి అందుతున్న తరుణంలో మొక్కజొన్న గింజలు ఆరవేస్తున్న క్రమంలో వర్షాలు తీవ్ర ఇబ్బందుతు పెడుతున్నారు. మండలంలోని నేరడి-బి, బిల్లుమడ, సింగిడి, పసుకుడి, భామిని, లివిరి గ్రామాల పరిధిలో మొక్కజొన్న కోతలు ముమ్మరమైన నేపథ్యంలో కష్టాలు పెరుగుతున్నాయి. కళ్లాల్లో బురద కష్టాలు పెరగడంతో వీధుల్లోనే ఆరబెట్టడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈదురు గాలులకు చేతికి అందాల్సిన రబీ వరి పంట చేలు నేల మట్టమవుతున్నాయి. గురండి, కాట్రగడ, బొమ్మిక, బత్తిలి ప్రాంతాల్లో వరి పంట నేలమట్టం అయ్యింది. పంట చేలు బురదలో కూరుకు పోతున్నాయి.

– భామిని